శ్రీరాంపూర్: జీఎం ఆఫీస్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న జీఎం

మంచిర్యాల అర్బన్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దళిత సంఘాల నాయకులు

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు , టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శ్రీహరి
- ఘనంగా అంబేద్కర్ వర్ధంతి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల, సంఘాల నాయకులు

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 6 : భారత దేశానికి రాజ్యాంగాన్ని ప్రసాదించిన డాక్టర బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూ లమాలలేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశంతోపాటు ఇతర దేశాలు సైతం అనుసరి స్తున్నాయన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, బీఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు సరోజ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జూపాక సుధీర్, దళిత సంఘాల నాయకులు కాటం రాజేశం, ఎర్రం తిరుపతి, ఐటం శంకర్, దుర్గం రాజేశ్, పొట మధుకర్, రాజమల్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

● హాజీపూర్ మండలంలో

హాజీపూర్, డిసెంబర్ 6 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ ఉన్నారు. అలాగే మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సోగాల కిష్టయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలాధ్యక్షుడు అసాది ప్రవీణ్, రేగుంట లింగయ్య అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

● దండేపల్లి మండలంలో..

దండేపల్లి, డిసెంబర్6: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ సంఘాల నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతిని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలో 100 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే నేడు అన్ని వర్గాల వారికి విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మేలు జరుగుతుందని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు లింగంపెల్లి బాపు, వివిధ కుల సంఘాల నాయకులు గోళ్ల రాజమల్లు, మాడ దయాకర్, ప్రేంసాగర్, నవీన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలోని ఐబీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

● గనులు, జీఎం ఆఫీస్‌లో..

శ్రీరాంపూర్, డిసెంబర్ 6: శ్రీరాంపూర్ ఏరియా, గనులు, ఓసీపీ, జీఎం ఆఫీస్‌లో బుధవారం అంబేద్కర్ వర్ధంతి సభలు జరిగాయి. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లో అంబేద్కర్ విగ్రహానికి జీఎం సంజీవరెడ్డి, డీవైజీఎం అరవిందరావులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రఘు కుమార్, ఏజీఎం మురళీధర్, అరవిందరావు, చిరంజీవు, గోసిక మల్లేశం, లైజన్ ఆఫీసర్ ఎస్ఈ కిరణ్‌కుమార్, నాయకులు మల్లేశం, వెంకటస్వామి, ప్రసాద్, బాపయ్య అఖిల ప్రియ పాల్గొన్నారు.

● ఓసీపీపై అంబేద్కర్ వర్ధంతి సభ

శ్రీరాంపూర్, డిసెంబర్ 6 : శ్రీరాంపూర్ ఓసీపీపై బుధవారం అంబేద్కర్ వర్ధంతి సభ జరిగింది. వర్ధంతి సభలో ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్, కేంద్ర ఉపాధ్యక్షుడు శంకర్‌రావులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ యూనియన్ల నుంచి మాడ సుధాకర్, మేకల వినోద్, మిల్కూరి రాజేందర్, కొండ శ్రీనివాస్, మోహన్, సతీశ్ వారి అనుచరులు 40 మంది ఐటీయూసీలో చేరగా జనక్ ప్రసాద్ యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి భీంరావు, గరిగె స్వామి, నాయకులు తిరుపతిరాజు, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, ప్రతాప్, చందు, మాజీ చైర్మన్ రమేశ్ పాల్గొన్నారు.

● లక్షెట్టిపేట మండలంలో..

లక్షెట్టిపేట, డిసెంబర్ 6: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని అంబేద్కర్ సంఘం సభ్యులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో నాయకులు స్థానిక అంబేద్కర్ చౌక్‌లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు ముల్కల్ల రాందాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిప్పకుర్తి నారాయణ, రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, బూపెల్లి మల్లేశ్, పొట్ట మధు, సంతపూరి జనార్ధన్, తోటపల్లి మహేందర్, చిప్పకుర్తి శ్రీనివాస్, మనోహర్, అక్షయ్, రవి, పట్టణ ఉపాధ్యక్షుడు తోగరి రాజు, శనిగారపు లింగన్న, మాలెం చిన్నయ్య, ధర్మయ్య, రవి,శ్రీధర్, శంకర్ పాల్గొన్నారు.

హాజీపూర్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శ్రీహరి

● మంచిర్యాల అర్బన్‌లో..

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 6 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఎంహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐబీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మడిపల్లి రాములు, సైదుల లక్ష్మణ్, జీవరత్నం, తిరుపతి, టేకం రవి పాల్గొన్నారు.

● జన్నారం మండలంలో..

జన్నారం, డిసెంబర్ 6: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్, బొర్లకుంట ప్రభుదాస్, ఇందయ్య, దుమల్ల రమేశ్, లచ్చన్న, చంద్రయ్య, రాజేశ్వర్, భాస్కర్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు రాజశేఖర్, ముజాఫర్ ఆలీఖాన్, మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మల్యాల బాపన్న, ఇబ్బు, సుధాకర్ పాల్గొన్నారు.

● సీసీసీ నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 6: నస్పూర్ మున్సిపాలిటీ లో, సీసీసీ కార్నర్‌లో అంబేద్కర్ సంఘాలు, మాల సంఘం, బహుజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాదాసి రవీందర్, నాయకులు సుర్మిల్ల వేణు, గర్మె రామస్వామి, గోషిక మనోజ్, అట్కపురం రాజలింగు,కొప్పర్తి రాజు,ఇరికిళ్ల పురుషోత్తం, ఐత పరమేశ్, అంబాల రాజు,చిలుక మల్లేశ్, ఇప్ప రవీందర్, రాకేశ్, చిలుక వంశీ, ఐత వెంకటేశ్, రమేశ్, వినయ్, మనోజ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

దండేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సీసీసీ కార్నర్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

జిల్లాలో తుంపుర్ల వర్షం

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 6 : తుఫాను ప్రభావం జిల్లాలో బుధవారం కూడా వర్షం పడింది. రోజంతా మబ్బులమయమై తుంపుర్ల జల్లులు పడ్డాయి. మరోవైపు చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. చాలా వరకు ప్రజలు ఇంటికే పరిమితమయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడుకునేందుకు రైతులు టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచారు.

యూడైస్‌పై హెచ్ఎంలకు శిక్షణ

దండేపల్లి, డిసెంబర్ 6 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ట్రైబల్ వెల్ఫేర్, ప్రైవేటు పాఠశాలల హెచ్ఎంలకు 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన యూడైస్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎస్ కోఆర్డినేటర్ నగేశ్ అవగాహన కల్పించారు. యూడైస్‌లో పాఠశాలలకు ఏ విధమైన మౌలిక వసతులు అవసరం, అవసరమైన వనరులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, తరగతి గదులు, మొదలగు అంశాలు ప్రొఫార్మాలో నింపి ఆన్‌లైన్ చేయాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు శంకర్ గౌడ్, రాజు, సీసీవో మల్లేశ్, సీఆర్పీలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

కార్మికులపై వేధింపులు మానుకోవాలి

శ్రీరాంపూర్, డిసెంబర్ 6: సింగరేణి అధికారులు కార్మికులపై వేధింపులు మానుకోవాలని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఆర్పీ 1గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కార్మికులను అకారణంగా బదిలీలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఎస్ఆర్పీ 1గనిలో కార్మికులను మేనేజర్ వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. మేనేజర్ గతంలో కుడా కార్మికులను వేధింపులకు పాల్పడ్డారని, అతనిపై అవినీతి ఆరోపణలున్నాయని ఆరోపించారు. అవినీతి అధికారులపై యాజమాన్యం చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశా రు. కార్మికుల శ్రమ దోపిడీ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ బ్రాంచి కార్యదర్శి అనిల్‌రెడ్డి, కేంద్ర కార్యదర్శి గోళ్ల సత్తయ్య, ఫిట్ కార్యదర్శి రేగుంట సంపత్, నాయకులు పెద్దన్న, దుర్గం లక్ష్మణ్, శ్రీనివాస్, నవీణ్, వెంకటస్వామి, బాల్య, తన్వీర్ పాల్గొన్నారు.

పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని నిరసన

ఫ్లకార్డులతో నిరసన తెలుపుతున్న జీసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 6 : పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంగం లచ్చన్న, గజ్జల వెంకన్న, బొడెంకి మహేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా విద్యార్థి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 6 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో ఈ నెల 8న జరిగే రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు జిల్లా విద్యార్థి ఎంపికయ్యాడు. పట్టణంలోని కార్మల్ పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి దాసరి షణ్ముఖ సాయి అండర్ - 14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. సాయిని పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ రిన్సీ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ టిస్సీ, పీఈటీలు సుకుమార్ ఫ్రాన్సిస్, అనిల్ కుమార్, చిరంజీవి, శ్రీలతలతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

జడ్పీ చైర్మన్‌కు ఘన నివాళి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 6: జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ నేత పాగల సంపత్‌రెడ్డి ఆకాల మృతి పార్టీకి తీరనిలోటని మంచిర్యాల తాజా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. బుధవారం నస్పూర్‌లోని మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో పాగల సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, వంగ తిరుపతి, హైమద్, వేల్పుల రాజేష్, డాక్టర్ రాజు, ముక్కెర వెంకటేష్, గర్మె భీమయ్య, కాటం రాజు, దగ్గుల మధు, కొయ్యల కొమురయ్య, సాజిద్, రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

శ్రీరాంపూర్, డిసెంబర్ 6: నస్పూర్ ఆర్‌కే 6 గుడిసెలు శ్రీరాంపూర్ కొత్త రోడ్‌లోని భక్తాంజనేయాలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వాముల సామూహిక పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వెల్మరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌కే 8 కాలనీ గణేశ్ మందిర్ నుంచి అయ్యప్ప, కుమారస్వామి, గణపతిల చిత్రపటా లను భక్తాంజనేయాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వాములు అగ్ని ప్రవేశం చేశారు. కార్యక్రమంలో గురుస్వామి కే శ్రీనివాస్, సభ్యులు బండారు రాజేశం, కుమారస్వామి, ధశరథం, రవిగౌడ్, క్యాతం సతీశ్, శ్రీనివాస్, దేవేందర్, మణికంత, బొడ్డు లచ్చన్న పాల్గొన్నారు.